## క్లుప్తంగా

### నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం


ఈవోకు చెక్కు అందజేస్తున్న విశ్వేశ్వరరావు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన కె.కె.విశ్వేశ్వరరావు తన మనుమడు సూర్యసుధీర్ పేరి ట గురువారం రూ.లక్ష విరాళాన్ని చెక్కు రూ పంలో ఈవో ఎస్.చంద్రశేఖర్‌కు అందజేశారు. దాతల ప్రోత్సాహంతోనే వందలాది మందికి నిత్యాన్నదానం అందుతోందని ఈవో తెలిపారు. రూ.లక్షకు మించి విరాళాలిచ్చిన దాతలకు రథసప్తమి వంటి పర్వదినాల్లో ప్రత్యేకంగా డోనర్ పాసులు అందజేస్తామని చెప్పారు.

### వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ మధుసూదనరావు

జి.సిగడాం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. మండల కేంద్రంలో పాగిరి– రణస్థలం వెళ్లే వాహనాల రికార్డులను ఎస్‌ఐ మధుసూదనరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గురువారం పరిశీలించారు. అనుమానం వచ్చిన ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.

### రాగోలులో చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రం ఏర్పాటు చేసిన దృశ్యం

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని రాగోలు రోడ్డు సమీపంలో వికాస్ బ్యాంక్ పక్కన విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గుండ భాస్కరరావు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ పెద్దలు చిట్టి జనార్దనరావు, గేదెల చెంగల్వరావు, యజ్జల గురుమూర్తి, బలగ శంగల్వరావు, గేదెల శ్యామలరావులు కలిసి చలివేంద్రం ప్రారంబించారు. ప్రయాణికులకు మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు.

### వైభవంగా షిర్డీసాయి ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న భక్తులు

గార: మండలంలోని బూరవెల్లి గ్రామంలో షిర్డీ సాయినాధుని ఆలయ ఏడో వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం ఆలయ అర్చకబృందం ఆధ్వర్యంలో క్షీరాభిషేక సేవ, విశేష అర్చనలు జరిగాయి. మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం తిరువీధి, ప్రత్యేక హారతులు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### చండీయాగ ఉత్సవాలు ప్రారంభం


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషి మాత ఆలయంలో చండీయాగ సహిత సహస్ర ఘటాభిషేకం, పంచాయతన యాగ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో తొలిరోజు అమ్మవారికి సుప్రభాత సేవ, గోపూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, పరిషత్, దీక్షాధారణ, రక్షాబంధన, రుత్విక్ వరుణ, మండప ఆవాహన, అగ్ని ప్రతిష్టాపనం జరిగాయి. రుత్వికుల ఆధ్వర్యంలో మహాలింగార్చన సహిత మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం 13 పట్టు చీరలతో చండీహోమం నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు.

### ఓటు హక్కుపై అవగాహన


ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న వెలుగు సిబ్బంది

ఎచ్చెర్ల: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని వెలుగు ఏపీఎం రామ్మూర్తి పిలుపునిచ్చారు. చిలకపాలెంలో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఆర్వో ఆదేశాల మేరకు ఓటు హక్కుపై అవగాహన కల్పించామన్నారు.

# వైఎస్సార్‌సీపీ పాలనలోనే సంక్షేమాభివృద్ధి


శ్రీకాకుళం రూరల్: ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- ఇంటింటా ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: ఏ ప్రభుత్వ హయాంలో చేయలేని అభివృద్ధిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేసి చూపించామ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం కసిమివలస, గేదెలవానిపేట గ్రామాల్లో గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌరుల ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. తాను రోడ్లు, భవనాల శాఖమంత్రిగా ఉన్నప్పుడు కసిమివలసలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, గ్రామస్తులంతా సొంతిళ్లు కట్టుకొని జీవనం సాగిస్తున్నారంటే దానికి కారణం ఆనాడు వైఎస్సార్ చలవేనన్నారు. నేడు ఆయన కుమారుడు జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చారని గుర్తు చేశారు. గత టీడీపీ ప్రభుత్వానికీ, ఇప్పటి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనకు బేరీజు వేసుకోవాలన్నారు. మహిళా సంఘాలను, రైతులను ముంచింది చంద్రబాబేనన్నారు. రాజధాని పేరిట రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, అలాంటి వ్యక్తి మరోసారి మాయమాటలతో వస్తున్నారని, ఎవ్వరూ నమ్మవద్దన్నారు. వలంటీర్ వ్యవస్థతో ఇంటికే పథకాలు చేరవేస్తుంటే.. చంద్రబాబు తన బినామీలతో ఎన్నికల సంఘానికి నోటీసులు ఇచ్చి అవ్వాతాతలకు పెన్షన్ పంపిణీ ఆపించారని పేర్కొన్నారు. సినీ నటుడు పవన్‌కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పక్క రాష్ట్రాల్లో ఉంటూ రాజకీయాలు చేస్తున్న విషయం అందరికీ తెల్సిందేనన్నారు. ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలంటే మేలు చేసిన ప్రభుత్వానికే పట్టం కట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ నెల 24న జరిగే నామినేషన్ కార్యక్రమానికి అందరూ హాజరై దీవించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, చిట్టి జనార్దనరావు, చిట్టి రవికుమార్, సాధు కామేశ్వరరావు, సాధు మురళీ, పసగాడ అప్పలరాజు, గొండు బారికవాడు తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం రూరల్: కుందువానిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన గజలక్ష్మి


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇంటింటా ప్రచార కార్యక్రమంలో ధర్మాన సుశ్రీ


శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): పెద్దరెల్లివీధి ప్రచారంలో యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

**ఫ్యాన్ గుర్తుకే ఓటేద్దాం..**
శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ రాజ్యాన్ని స్థాపించారని మంత్రి ధర్మాన ప్రసాదరావు కోడలు ధర్మాన సుశ్రీ అన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకి ఓటేసి అటు సంక్షేమ పాలనకు, ఇటు అభివృద్ధి రథసారథి మంత్రి ధర్మానను గెలిపించాలని కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం నగరంలోని పీఎస్ఎస్ఎం స్కూల్ సమీపంలో భీమేశ్వర స్వామి గుడి వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చల్ల మంజు, పాలిశెట్టి మధుబాబు, సిజు, గుడ్ల దామోదరరావు పాల్గొన్నారు.

**పెద్ద రెల్లివీధిలో యువనేత ప్రచారం..**
బడుగు, బలహీనవర్గాలంటే అటు సీఎం జగనన్నకు, తన తండ్రి ధర్మానకు ఎనలేని అభిమానమని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. ఈ ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలుచేసిన నాయకుడు జగనన్న అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రుషి, జలగడుగుల శ్రీనివాస్, జ్యోతిప్రసాద్, లాయర్ శ్యామ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మాన ప్రసాదరావు సతీమణి గజలక్ష్మీ గురువారం కుందువానిపేటలో ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ సూరాడ సూర్యం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నిర్మల, జెడ్పీటీసీ రుప్ప దివ్య, మూకళ్ల సుగుణ, పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, పీఏసీఎస్ గొండు కృష్ణ, మూకళ్ల తాతబాబు, సూరాడ సూర్యం, కోరాడ నర్సింగరావు, కనుగుల అప్పలనాయుడు, గంగు నరేంద్రకుమార్, లోలుగు శ్రీనివాసరావు, బాబు, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి సీఎం జగన్


ఎచ్చెర్ల క్యాంపస్: కేశవరావుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, ప్రగతి సాధ్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని చిలకపాలెం, ఎస్ఎంపురం, కేశవరావుపేట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. జెడ్పీటీసీ, రాష్ట్ర ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బల్లాడ హేమమాలిని రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, నక్క కృష్ణమూర్తి, మూగి శ్రీరాములు, కేవీవీ సత్యనారాయణ, పైడి నర్సింగరావు, కొత్తకోట సూర్యారావు, డొంక వెంకటరమణ, కూన అప్పలనాయుడు, చిలక సన్యాసప్పడు తదితరులు పాల్గొన్నారు.

**పేదల పక్షపాతి సీఎం జగన్**
రణస్థలం: పేదల పక్షపాతిగా ఉన్న సీఎం జగన్‌మోహన్ రెడ్డి మరలా గెలిపించాలని రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజినీ, మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ తెలిపారు. మండల కేంద్రంలోని మెంటాడ, నారువ పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధి వేతనదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా కిరణ్ కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి గురాన మానస, సర్పంచ్‌లు బాకీ లక్ష్మి, కాటుకుని దేవి తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పాలనను ఆదరించండి**
రణస్థలం: సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనతో ఎంతో మంది పేదల కుటుంబాల్లో వెలుగులు కనిపించాయని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ అన్నారు. మండలంలోని కోటపాలెం పంచాయతీలోని ఉపాధి వేతనదారులకు జగనన్న సంక్షేమ పాలనను వివరించారు. సీఎం జగన్ బడుగు,బలహీన వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఇంటికే సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తుచేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా కిరణ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ కన్వీనర్ చిల్ల వెంకటరెడ్డి, గ్రామ నాయకులు గొర్లె జగదీష్, కిశోర్ కుమార్, గొర్లె తిరుపతినాయుడు, జోగ శ్రీనివాసరావు, చౌదరి రాము, అప్పలనాయుడు పాల్గొన్నారు.


రణస్థలం: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ పరిమళ


రణస్థలం: కోటపాలెంలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న సాయికుమార్

# ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కే మా మద్దతు

జి.సిగడాం: తామంతా ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌తోనే ఉన్నామని జి.సిగడాం ఎస్సీ కాలనీ వాసులు పనస తులసీదాస్, కారు నాగరాజు, ముద్దాడ గౌరీశ్వరరావు, చీడి సాయికుమార్, పిన్నింటి ఈశ్వరరావు, నిద్దాన గౌరీ, ముద్దాడ అప్పలసూరి, బోనేల గౌరీ, ముద్దాడ అప్పారావు వెల్లడించారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాలాంటి బడుగు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అనేక పదవులు ఇచ్చారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయంలో పేదలకు ఎలాంటి పదవులు దక్కలేదన్నారు. తామంతా సైనికుల్లా పనిచేసి గొర్లె కిరణ్‌కుమార్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తామన్నారు. మండా గణపతి, జామి ఈశ్వరరావు, ఆదినారాయణ, చీడి అప్పారావు, మండా రాములు, బోనేల పైడినాయుడు, నిద్దాన అన్నాజీ, బొత్స గురుమూర్తి, మరడ నీలకంఠ, కారు గణపతి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సీ కాలనీ వాసులు

# ఎంపీ ప్రచారానికి క్యాడర్ దూరం

- గైర్హాజరైన గుండ వర్గీయులు
- అభ్యర్థిత్వం ఇక మారదంటున్న గొండు వర్గీయులు

శ్రీకాకుళం: శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు గురువారం పెద్ద మార్కెట్ పరిసరాల్లో జరిపిన ఎన్నికల ప్రచారానికి నగర క్యాడర్ దూరంగా ఉంది. గుండ వర్గంలోని ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, కొర్ని నాగార్జున ప్రతాప్ మినహా ఎవ్వరూ హాజరుకాలేదు. గొండు వర్గాన్ని తొలి నుంచి గుండ వర్గం వ్యతిరేకిస్తుండగా, ఎంపీ ప్రచారానికి వస్తే గుండ వర్గం తప్పక పాల్గొంటుందని ఇప్పటివరకు భరోసాతో ఉండేవారు. బుధవారం రాత్రి నుంచి ఎంపీ నగర క్యాడర్‌కు ఫోన్‌లు చేసి ప్రచారంలో పాల్గొనాలని కోరినా ఏ ఒక్కరూ స్పందించకపోవడం చర్చనీయాంశమయ్యింది. గురువారం నాటి ప్రచారంలో నగరానికి చెందిన కీలక క్యాడర్ గైర్హాజరు కావడం గొండు వర్గం ఆవేదన చెందుతోంది. ఎంపీ చెప్పినా వారు వినరన్న నమ్మకానికి వచ్చి ఆయా వార్డుల్లో ప్రత్యామ్నాయం చూసే పనిలో నిమగ్నమయ్యారు.

**మార్కెట్ అభివృద్ధిపై వ్యాఖ్యలు..**
శ్రీకాకుళం నగరంలోని పొట్టిశ్రీరాములు మార్కెట్ అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని ఎంపీ చెప్పుకోవడం పట్ల తెలుగుదేశం క్యాడర్‌లోనే ఆక్షేపణలు వినిపించాయి. దూడ భవాని శంకర్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఆకస్మిక తనిఖీ పేరిట పెద్దమార్కెట్‌ను సందర్శించడం, కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తామనడం నగర ప్రజలకు ఇప్పటికీ జ్ఞాపకమే. తర్వాత 2004 వరకు హామీని అమలుచేయకపోవడంతో సీఎంగా వైఎస్ రాజశేఖరరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి రెవెన్యూమంత్రిగా ఉన్న ధర్మాన ప్రసాదరావు మార్కెట్ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లడం, మార్కెట్ అభివృద్ధికి నాలుగు కోట్లు రూపాయలు మంజూరు చేయడం అందరికీ తెలిసిందే. దీనిని విస్మరించి ఎంపీ వ్యాఖ్యానించడం విమర్శలకు తావిచ్చింది.

**టికెట్ మాదే..**
ఎంపీ తమతో పాటు ప్రచారంలో పాల్గొనడంతో గొండు వర్గం ఇక ఎమ్మెల్యే అభ్యర్థితత్వం మారదన్న ధీమాకు వచ్చారు. పది రోజులుగా అభ్యర్థిత్వం మారుతుందని, గుండ వర్గం ప్రచారం చేస్తుండటంతో గొండు వర్గీయులు లోలోన భయపడుతూ వస్తున్నారు. ఎంపీయే స్వయంగా గురువారం నాడు ప్రచారంలో పాల్గొనడం, ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ అంటూ పరిచయం చేయడంతో అధిష్టానం సూచనలతోనే ఇది జరిగిందన్న ప్రచారం జరుగుతోంది.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు


జామియా మసీదులో ప్రార్థనలు చేస్తున్న చిన్నారి


టౌన్‌హాలు నుంచి ప్రార్థనల అనంతరం వస్తున్న ముస్లిం మహిళలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని ముస్లింలు రంజాన్ పండగ సందర్భంగా ఈదుల్ ఫితర్ నమాజులు గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగన చేసుకొని ఈద్‌ముబారక్‌లు చెప్పుకున్నారు. పేదలకు దానధర్మాలు చేశారు. చారిత్రక జామియా మసీదులో ముఫ్తీ జియా ఉల్ రహమాన్, ఇమామ్ అబ్దుల్ వహాబ్‌ల ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. చంపా మసీదు, నూరానీ మసీదు, చందా మసీదు, మచ్చన్‌బీ మసీదు, మదినా మసీదు, మీనా మసీదుల ప్రతినిధులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ అభ్యర్థి గొండు శంకర్‌లు మసీదుకు వచ్చి ముస్లింలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మసీదు అధ్యక్ష కార్యదర్శులు మహిబుల్లా ఖాన్, అక్బర్ బాషా, ఎం.ఏ.రఫీ పాల్గొన్నారు. పట్టణంలోని టౌన్‌హాలులో మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# బడుగుల ఆశాజ్యోతి పూలే

మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో త్యాగాలు చేశారని, ఆయన సేవలు నిరుపమానమని వక్తలు పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గురువారం శ్రీకాకుళం, ఎచ్చెర్ల నియోజకవర్గాల వ్యాప్తంగా నిర్వహించారు. విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


శ్రీకాకుళం: పూలేకు నివాళులు అర్పించిన దళిత బహుజన జేఏసీ నేతలు


శ్రీకాకుళం పాతబస్టాండ్ శాంతినగర్‌కాలనీలో పూలే విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీసీ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు


శ్రీకాకుళం న్యూకాలనీ: పూలే విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న బహుజన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ ప్రతినిధులు


ఎచ్చెర్ల క్యాంపస్: ఆర్‌జీయూకేటీ ఎస్ఎంపురం క్యాంపస్‌లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ కేవీజీడీ బాలాజీ


శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): పూలే పార్కులో నివాళులు అర్పిస్తున్న బహుజన సంఘాల నాయకులు


రణస్థలం: మండల కేంద్రంలోని జ్యోతీరావు పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్


శ్రీకాకుళం న్యూకాలనీ: హయాతినగరం గురుకుల పాఠశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి


శ్రీకాకుళం రూరల్: పెదపాడులోని క్యాంపు కార్యాలయం వద్ద జ్యోతిరావుపూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

## సంక్షిప్తంగా..

**స్వయంప్రభ వృత్తాంతంపై ప్రవచనం**
శ్రీకాకుళం కల్చరల్ : స్థానిక ఉపనిషన్మందిరంలో జరుగుతున్న శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం స్వయంప్రభ వృత్తాంతంపై డాక్టర్ పిలకా శాంతమ్మ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయంప్రభ అనే తాపసి దయతో హనుమ, అంగదుడు తదితర వానరయోధులు చీకటి గుహనుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. బారువ కోమలరా వు, పైడి హరనాథరావు, పి.పతంజలి శాస్త్రి, సాయిప్రసాద్, ఎస్.నారాయణమూర్తి, కామేశ్వరరావు, రమేష్, ఎన్.నర్సింహమూర్తి, బాబూరావు పాల్గొన్నారు.

**ప్రశాంత ఎన్నికలే లక్ష్యం**
శ్రీకాకుళం క్రైమ్: ప్రశాంత వాతావరణంలో ఎన్నిలు జరిగేందుకు అందరూ సహకరించాలని శ్రీకాకుళం ఒకటో పట్టణ ఎస్ఐ బలివాడ గణేష్ అన్నారు. గురువారం నగరంలోని మండలవీధిలో ఎన్నికల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఒకటో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల పరిశీలన**
జి.సిగడాం: గ్రామాల్లో ఎన్నికల నియామవళిపై ప్రత్యేక నిఘా వేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి ఎన్.వి.లక్ష్మణమూర్తి, మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమామహేశ్వరరావు సూచించారు. మండలంలోని మెట్టవలస, గెడ్డకంచరాం, జాడ, డి.ఆర్.వలస. జి.సిగడాం, వెంకయ్యపేట, జగన్నాథవలస పోలింగ్ కేంద్రాలను గురువారం పరిశీలించారు. ఎస్ఐ మధుసూదనరావు, జోనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**400 మందికి అన్నదానం**
శ్రీకాకుళం కల్చరల్: విశాఖ-బీ కాలనీలోని షిరిడీ సాయి మందిరంలో గురువారం 400 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. అదే విధంగా జిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి జాడ సాయి, ఉర్లాం శివతేజ, కొంక్యాన శివశంకర్ పాల్గొన్నారు.

**రక్తదాతల సేవాస్ఫూర్తి**
శ్రీకాకుళం కల్చరల్: అత్యవసర పరిస్థితిలో రక్తాన్ని అందించేందుకు ముందువస్తున్న రక్తదాతలు అభినందనీయులని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. గురువారం రెడ్‌క్రాస్ రక్తనిధి కేంద్రంలో ఎస్‌డీపీ ద్వారా ప్లేట్‌లెట్స్ దానం చేశారు. యోగా గురువు ధనుంజయరావు ప్రేరణతో ఐఐఐటీలో పనిచేస్తున్న టి.వెంకటేష్ ఓ చిన్నారికి ప్లేట్‌లెట్స్ అందించి పాప ప్రాణాలు కాపాడారు. మహమ్మద్ రఫీ అనే వ్యక్తి కూడా ప్లేట్ లెట్స్ అందించి స్ఫూర్తిగా నిలిచారు.

**విద్యార్థినులకు అభినందన**
శ్రీకాకుళం కల్చరల్: రక్తదానం ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినులు బి.శృతి, ఎం.గాయత్రి, యు.దీపిక, ఎస్.పావని, జి.ఉష, టి.ఈశ్వరి, వి.సునీత, కె.శిరీష, జి.సువర్ణలను రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు గురువారం అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధి నంది ఉమాశంకర్, లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, యు.శివతేజ, మదర్స్ లవ్ ఫౌండేషన్ రౌతు సుప్రజ, చిన్మయరావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు బి.సతీష్, ఎ.నర్సింగరావు, గుణాకర్, సుజాత, కోమలి పాల్గొన్నారు.

**కొనసాగుతున్న వలంటీర్ల రాజీనామా**
గార: మండలంలో వలంటీర్లు రాజీనామాలు కొనసాగుతున్నాయి. గురువారం శ్రీకూర్మం, కళింగపట్నం తదితర సచివాలయాల నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేశారు. సెక్రటరీ, ఎంపీడీవో ఆమోదం అనంతరం ఆన్‌లైన్‌లో రాజీనామాలు ఉంచుతున్నారు.